

డిఆర్‌ఓగా కె.లక్ష్మి శివజ్యోతి

ప్రజాశక్తి-నెల్లూరు: బాపట్ల డిఆర్‌ఓగా పనిచేస్తున్న కె. లక్ష్మీ శివజ్యోతిని నెల్లూరుజిల్లా రెవెన్యూ అధికారిణిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు నెల్లూరు డిఆర్‌ఓగా ఉన్న సి. వెంకట నారాయణమ్మను అమరావతిలోని జనరల్ అడ్మినిస్ట్రేషన్ లో రిపోర్టు చేయాలని ప్రభుత్వం సూచించింది. ఇదే క్రమంలో రాష్ట్రంలో 35 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా లక్ష్మి శివజ్యోతిని నెల్లూరు డిఆర్‌ఓగా నియమించారు. ఇప్పటి వరకు పోస్టింగ్ కోసం వెయిటింగ్ లో ఉన్న డిప్యూటీ కలెక్టర్ బి. చిన్న ఓబులేసును తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ గా , అదే విధంగా పోస్టింగ్ కోసం వెయిటింగ్ లో ఉన్న వి. దేవేందర్ రెడ్డిని నెల్లూరుజిల్లా డిజాస్టర్ మేనేజ్ మెంట్ డిపిఎంగా నియమిస్తూ జిల్లా కేంద్రానికి ఉత్తర్వులు జారీ చేశారు.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించని ప్రభుత్వాలు

-డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

జెండా ఊపి జాతాను ప్రారంభిస్తున్న డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పోటీ పడి ప్రతేదాని జ్యాబ్ క్యాలం డర్‌ను విడుదల చేసి నిరు ద్యోగ సమస్యను రూపుమా పుతా మని ఆర్భాటంగా హామీలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జీపు జాతాను నిర్వహించారు. మంగళవారం నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి జాతాను ప్రారంభించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ జాతా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్‌లు జెండా ఊపి జీపు జాతాను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పాఠ్య పుస్తకాలు అందరికి పంపిణీ చేయా లని, జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని, నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, జీఓ నెంబర్ 107, 108 రద్దుచేసి ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లన్నీ ప్రభుత్వ కోటాలోనే ఉండాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వెనుకబడిన ప్రాం తాలైన సీతారాంపురం, ఉదయగిరి, మర్రిపాడు మండ లాలలో ప్రభుత్వరంగ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించా లన్నారు. ఏపీ జెన్కోను ప్రయివే టీక రణ చేసే నిర్ణయాలను ఉపసం హరించుకోవాలన్నారు. పీజీలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 77 రద్దు చేస్తే విద్యా దీవెన అమలు చేయాల న్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే జీపు జాతలో విద్యార్థులు యువతీ యువకులు పాల్గొనాలని కోరారు. అనంతరం విద్యారంగ, నిరుద్యోగ ,సమస్యలు పరిష్కరించాలన్నారు. జీపు జాతా దామరమడుగు, యల్లాయపాళెం, రాజుపాళెంలలో స్కూల్ హాస్టల్ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ బందం సందర్శించింది. ఆరు రోజుల పాటు జరిగే ఈ జాతా ఈనెల 10న నెల్లూరులో ముగుస్తోంది. 8 నియోజక వర్గాల్లోని పాఠశాలలు, కళాశాలు హాస్టళ్లలో పర్యటిస్తారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు హర్ష, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ, జిల్లా అధ్యక్షులు నరసింహ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాయం శ్రీనివాసులు

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు

ప్రజాశక్తి-నెల్లూరు: ఈ నెల 15,16,17 మూడు రోజుల పాటు నగరంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు భ.ని.కా. సంఘం నాయకులు కాయం శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఆ రంగానికి చెందిన బెల్దారి మేస్త్రిలతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వాలు రెండూ ఒక పథకం ప్రకారం కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, ముఖ్యంగా రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల పరిస్థితి దారుణంగా నెలకొన్నదన్నారు. గత ఎన్నికల సమయంలో వైసిపి నాయకులు రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకొనేందుకు రకరకాల వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయకుండి విస్మరించిందన్నారు. . ఈ నేపథ్యంలో నగరంలో ఈనెల 15.16.17 తేదీలలో జరుగుమూడు రోజులపాటు ఆల్ ఇండియా వర్కింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో 14వ తేదిన విఆర్‌సి క్రీడా మైదానం నుంచి ముత్తుకూరు గేటు సెంటర్ వరకు భవన నిర్మాణ కార్మికులతో భారీ స్థాయిలో ప్రదర్శన అనంతరం భహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని భవన నిర్మాణ కార్మిక రంగంలో పనిచేస్తున్న పలు విభాగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

22 మందితో నూతన కమిటీ ఎన్నిక

భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శిలుగా వి. శ్రీనివాసులు .ఎం. శ్రీనివాసులుఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె చాన్ బాషా. అల్లాడిగోపాల్, ఆర్ .శ్రీనివాసులు, ఆవుల.పెంచలయ్య పి .సుర్యానారాయణ, బాల రాజు. శ్రీవాసులు, ఎం .చిరంజీవి, జె.చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పకడ్బంధీగా ఉండాలి

ప్రజాశక్తి-ఉలవపాడు,గుడ్లూరు

ఓటర్ల జాబితా పకడ్బంధీగా ఉండాలని ఎన్నికల సంఘం పటిష్ఠమైన చర్యలు తీసుకుంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. హరి నారాయణన్ అన్నారు. ఓటర్ల జాబితా పకడ్బంధీగా ఉంటే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయన్నారు. ఎన్నికల సంఘం నియమించిన ప్రత్యేక అధికారులు, కలెక్టర్, ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు వారి పరిధిలో ఓట్ల తొలగింపు ప్రక్రియ సరిగా జరిగిందాలేదా పరిశీ లిస్తున్నారని తెలిపారు. మంగళ వారం కలెక్టర్ కందుకూరు నియోజక వర్గం ఉలవపాడు,తెట్టు, ఎరుకల పాడు, ఎస్‌టి కాలనీలలో ఓట్లు తొలగించిన వారి ఇళ్ల కు వెళ్లి తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రతి నియోజక వర్గంలో తొలగించిన ఓట్లను రాండంగా తనిఖీ చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.ఓటర్ల జాబితా నుండి ఓటు తొలగించిన విషయమై క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు తనిఖీ చేశారు.జిల్లా ఎన్నికల అధికారిగా ఉలవ పాడు,తెట్టు,ఎరుకల పాలెం,ఎస్‌టి కాలనీ లలో చనిపోయిన, రెండు ఓట్లు నమోదైన వారి ఓటు తొలగింపు, వేరే ప్రాంతాలకు నివాసం మార్చు కున్నవారి ఓటు తొలగించడం పై వాస్తవ పరిస్థితిని కలెక్టర్ వారి ఇంటికి వెళ్లి పరిశీలించారు. చనిపోయారా , ఇక్కడ లేకుండా వేరే ప్రాంతాలకు వెళ్లి పోయారా అని కుటుంబ సభ్యులను, పరిసర ప్రాంతాల వారిని ఆరాతీశారు. ఓటు తొలగించే ముందు వారి కుటుంబ సభ్యులకు తెలియ జేశారా లేదా అని విచారించారు. జనవరి 6, 2022 నుండి 21.7.23 వరకు ఓటరు జాబితా నుండి ఓటు తొలగించినవారి విషయమై గత ఇప్పటికే 6నియోజక వర్గాలలో ర్యాండంగా తనిఖీ చేశామన్నారు. ఓటరు వివరాలు రికార్డులు భద్రంగా ఉంచాలని అధి కారులకు సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ బ్రహ్మయ్య ,డిప్యూటీ తహశీల్దార్, వార్డు సెక్రటరీలు, విఆర్ఒలు, బిఎల్ఒలు, తదితరులున్నారు

ఓటర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

యానాదుల సమగ్ర అభివద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని యానాదుల పొలిటికల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కేసి పెంచలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని వెన్నెల కంటి రాఘవయ్య భవన్లో విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రాజకీయ పార్టీలు యానాదులను రాజకీయంగా వాడుకుంటున్నారే తప్ప పదవులను మాత్రం కేటాయించడం లేదన్నారు. యానాదులకు తప్పని సరిగా ఎంఎల్‌సి స్థానాన్ని కేటాయించాలని, యానాదులు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. యానాదులు మోసం చేస్తున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పేలాగా తమ నిర్ణయం ఉండబోతుందన్నారు. రాష్ట్రంలోని యానాదులను చైతన్యపరిచి ఒక్కతాటిపై నిలిపేందుకు గుంటూరులో యానాదుల మహాసభ నిర్వహిస్తున్నామని, ఈ మహాసభకు యానాదులు అధిక సంఖ్యలో హాజరై రాజకీయ పార్టీలకు కన్ను తెరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తిరువీధి సతీష్ చంద్ర, జిల్లా కోశాధికారి ఎల్లంపల్లి రమేష్ జిల్లా నాయకులు మాణికుల మురళి ఎల్లంపల్లి శ్రీనివాసులు, రేపల్లె మధు, పొ ట్లూరు ప్రసాదు, ఆ ఉష ఇండ్ల రమ్య కొల్లూరు వరలక్ష్మి ప్రభావతి ఇండ్ల రమాదేవి పొట్లూరి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెసి పెంచలయ్య

రాజకీయ పార్టీలు సహకరించాలి

సమావేశానికి హాజరైన అధికారులు

ప్రజాశక్తి-నెల్లూరు

పరిపూర్ణమైన ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. మంగళవారం పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వ హించారు. ఈ సమీక్ష లో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని సమస్యలను కమిషనర్ దష్టికి తీసుకురాగా వాటిని పరిష్కారానికి సానుకూ లంగా స్పందించారు. ఈ సందర్భ ంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్ల జాబితా రూపొందించడంలో బూత్ లెవెల్ అధికారులకు సహకరిం చాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కమిషనర్ సూచిం చారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం వున్న ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పు లకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నారని, పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు వారికి సంపూర్ణంగా సహకరించినట్లయితే ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించ గలమన్నారు. స్వయంగా క్లయిములు అందించిన వారికి తప్పనిసరిగా రసీదులు జారీ చెయ్యవలేనని తెలియచేసినారు. రాజకీయ పార్టీలన్నీ ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవెల్ ఏజెంట్ను నియమించాలని కోరారు. బి.ఎల్.వో లు ఇంటింటికి తిరిగి ముందస్తు ఓటర్ల జాబితా పనులను పూర్తి చేయనున్నారని వివరించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు టి.డి.పి భువనేశ్వరి ప్రసాద్, బి.యస్.పి. శ్రీరామ్,మురళి , ఏ.ఈ.ఆర్.ఓ లు దేవీ కుమారి, నిర్మాలనంద బాబా, శ్రీనివాసులు, ధనుంజయరెడ్డి, దశయ్య, ఈ.డి.టి.మాధవి ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఆశావర్కర్లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ఆశా వర్కర్లను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదనమ్మ, రేణుకమ్మలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆశ వర్కర్‌ని ప్రభుత్వోద్యోగులుగా గుర్తించేటట్లు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోడూరు, వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మధుసూదనమ్మ రేణుకమ్మలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్య రంగంలో కీలకంగా పనిచేస్తున్నారన్నారు. ప్రజలకు సేవ చేసే ఆశా వర్కర్లను ఆదుకోవాల్సినటువంటి ప్రభుత్వం అందుకు భిన్నంగా చిన్న చూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హర్యానా రాష్ట్రంలో ఆశా వర్కర్లపై జరిగిన పాశవిక ధమనకాండను ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆశా వర్కర్లకు అనుకూలంగా చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో తమ నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

భద్రతా నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: అదాని కృష్ణపట్నం పోర్టులో ఉద్యోగులు, కార్మికులు, తప్పనిసరిగా భద్రతా నియమాలను పాటించాలని అదానీ కృష్ణపట్నం పోర్టు సిఓఓ సంజయ్ కోత పేర్కొన్నారు. మంగళవారం పోర్టులో “లైఫ్ సేవింగ్ సేఫ్టీ రూల్స్” అనే కార్యక్రమంలో భాగంగా భద్రతా నియమాల అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాన్ని రక్షించే భద్రత నియమాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని తెలిపారు. భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాలుగు రోజులు పాటు భద్రత నియమాలపై పోర్ట్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. “నా భద్రత నా సొంతం” అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సేఫ్టీ హెడ్ రామకష్ణ, సెక్యూరిటీ డిజిఎం మనోహర్ బాబు, మనీష్ దావే, హెచ్‌ఆర్ డీజీఎం సిహెచ్ శ్రీనివాస్, అడ్మిన్ ఏజీఎం గంగా సతీష్, పుచ్చలపల్లి శ్రీనివాసులు, నిశాంత్, ఎస్‌కె అక్బర్, వివిధ విభాగాల హెచ్ఒడిలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

చంద్రబాబును సిఎం చేయడమే ధ్యేయం

ప్రజాశక్తి-కందుకూరు: పరమచెత్తగా పరిపాలించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రికార్డ్ సష్టించారని, ఈ నాలుగేళ్లలో ఒక్క మంచిపని కూడా చేయలేక చతికలబడ్డారని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా, కందుకూరు పట్టణంలోని 31వ వార్డు నాంచారమ్మ కాలనీలో నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన మినీ మేనిఫెస్టో లోని అంశాలను వివరిస్తూ, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయబోయే అభివద్ధి సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు.కార్యక్రమంలో దామా మల్లేశ్వర రావు, చిలకపాటి మధు, వడ్డేళ్ల రవిచంద్ర, నాదెళ్ల వెంకట సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార వారోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు: ఐసిడిఎస్ ప్రాజెక్టులో పోషణ మహోత్సవంలో భాగంగా యానాది పాలెం అంగన్వాడీ సెంటర్లో పౌష్టకాహార వారోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా తక్కువ ఖర్చుతో అధిక పోషణ విలువలు కలిగిన చిరుధాన్యాలతో వివిధ రకాల పిండి వంటకాలు అంగన్వాడి కార్యకర్తలు తయారు చేసుకుని ప్రదర్శించడం జరిగింది. సెక్టార్ టీచర్ల తో పాటు హెచ్ఎం సుభాషి, టీచర్ శారద తదితరులు పాల్గొన్నారు.

ప్రజా క్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: నిరుపేదల కష్టాలు తీర్చడమే వైసిపి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమనిమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా మంజూరైన నూతన పెన్షన్లను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కన్నం హేమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక భద్రతా కల్పించడమే వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం ఉద్దేశ్యం అన్నారు.కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, జెడ్పిటిసి శేషమ్మ, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, వైసీపీ నాయకులు మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, తలమంచి సురేంద్ర బాబు, శ్రీనివాసులు నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మాణంలో భాగంగా శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పిలుపుమేరకు కందుకూరు పట్టణ , మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ తమ వంతు సహకారం గా మంగళవారం 85,500 రూపాయలు కానుకను ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు తల్లపనేని వెంకటేశ్వర్లు, కొడాలి కోటేశ్వరరావు, మాలకొండయ్య పట్టణ రూరల్ డీలర్లు ఉన్నారు .

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: వలేటివారిపాలెం మండలం, నూకవరం గ్రామం ఆది ఆంధ్ర కాలనీకి సంబంధించిన బద్దిపూడి దావీదు ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఆ గ్రామస్తులు ద్వారా ఆ విషయం తెలుసుకున్న కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ అధ్యక్షుడు రెబ్బవరపు మాలాద్రి బద్దిపూడి దావీదుకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు బద్దిపూడి శిఖామణి, చదరవాడ కొండయ్య, రాయపాటి శ్రీనివాసరావు, ఇంటూరి రవి, బొక్క మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో 11కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలం పుంజుకుంటోంది. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు కార్యకర్తలకు కల్పిస్తున్న భరోసాతో, అనేకమంది పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని టిడిపి నాయకులు చెప్పారు. తాజాగా ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీలోని మందబయలు సంఘం (యానాది కాలనీ) కు చెందిన 11 కుటుంబాల వారు వైసీపీకి గుడ్ బై చెప్పి, తెలుగుదేశం పార్టీలో మంగళవారం చేరారు. ఇంటూరి నాగేశ్వరరావు వారందరికీ పసుపు కండువాలు కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కషి చేస్తామని, కొత్తగా పార్టీలో చేరిన వారు తెలిపారు. కార్యక్రమంలో కన్నా ప్రసాద్, పోలుబోయిన శ్రీనివాసులు, మెట్టా శ్రీనివాసరెడ్డి, కాటాబత్తిన వెంకటేశ్వర్లు, తన్నీరు బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: కుంటి సాకులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆటో డ్రైవర్లకు వాహనం మిత్ర పథకం వర్తించకుండా దగా చేశారని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా విమర్శించారు. మండలంలోని నరుకూరు సెంటర్లో మంగళవారం ఆటో యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలపై ఘాటు విమర్శలు సంధించారు. వాహన మిత్ర పథకం ద్వారా ఆటోలకు రిపేర్ ఖర్చుల కింద 10 వేల రూపా యలు ఇస్తానని చెప్పిన జగ న్మోహన్ రెడ్డి మోసం చేశారని విమర్శించారు. రకరకాల కార ణాలతో వాహన మిత్ర పథకా నికి ఆటో డ్రైవర్లను దూరం చేసే ప్రక్రియను వైసీపీ ప్రభు త్వం చేపట్టిందని ఆరోపించారు. సమావేశంలో ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిడుగు మురళి, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపు ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు: ఓట్ల తొలగింపు ప్రక్రియ పరిశీలనకు వెళ్లిన కలెక్టర్‌కు గుడ్లూరు మండలం తెట్టు ఎస్‌టి కాలనీలో చలంచర్ల విజయలక్ష్మి వికలాంగురాలు మూడు చక్రాల సైకిల్ ఇప్పించాలని, వికలాంగులకు ఇచ్చే పింఛన్ ఇప్పించాలని కలెక్టర్ హరినారాయణన్ ను కోరారు. సంబంధిత అధికారులకు తెలియజేసి పెన్షన్ పెంపుదలకు చర్యలు తీసుకుంటామని, మూడు చక్రాల సైకిల్ ఇప్పిస్తామని కలెక్టర్ ఆమెకి తెలిపారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలి

మాట్లాడుతున్న జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు

ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకష్ణన్ అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులను సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆకాంక్షించారు. మంగళవారం ఉపాధ్యాయు దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం -2023 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ తదితరులు హాజరైయ్యారు. ముందుగా డాక్టర్.సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ గురువులు అనగా చిన్ననాటి నుంచి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ఒక మంచి పౌరుడిగా తీర్చిదిద్దేవారన్నారు. విద్యారంగానికి డాక్టర్ సర్వేపల్లి రాధా కష్ణన్ చేసిన సేవలను స్మరించుకుంటూ వారి అడుగు జాడల్లో ఉపాధ్యాయులు నడవాలన్నారు. ఉపాధ్యాయులు వారి ఉద్యోగ ధర్మంతో, అంకిత భావంతో పని చేసి దేశానికి మంచి నైతిక విలువలతో కూడిన పౌరులను అందించాలన్నారు. ఈ సందర్భంగా తనకు విద్యను నేర్పిన గురువును గుర్తు తెచ్చుకొన్నారు. నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ, ‘మాతదేవోభవ.. పితదేవోభవ.. ఆచార్యదేవోభవ’ అనే సూక్తి, తల్లిదండ్రుల తర్వాత గురువులకు ఉన్న ప్రాధాన్యం తెలియజేస్తున్నదన్నారు. క్రమశిక్షణ, జ్ఞానం పెంపొందించి, లక్ష్యం పట్ల వారికి స్పష్టమైన అవగాహన కలిగించి, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ వత్తిని వత్తిగా భావించకుండా, భాధ్యతగా స్వీకరించి తమ విద్యా బోధనతో సమాజంలో మార్పు తెచ్చి సమ సమాజ స్థాపనకు కంకణ బద్ధులు కావాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ మాట్లాడుతూ, అనంతరం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 48 మంది ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ జిల్లా విద్యా శాఖాధికారి నారాయణ రావు, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, నగర పాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు మొబినా, నెల్లూరు, కావలి ఉప జిల్లా విద్యా శాఖాధికారులు రఘురామయ్య, ప్రసన్నలక్ష్మీ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో

పొదలకూరులో

ప్రజాశక్తి-పొదలకూరు

డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.విష్ణువర్ధన్ మాట్లాడుతూ రాధాకష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాచ లన్నారు. క్రమశిక్షణ వత్తిపట్ల నిబద్ధత కలిగి మంచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల అధ్యాపక సిబ్బంది డాక్టర్ రాధాకష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ జనార్దన్ రావు మాట్లాడుతూ సమాజ సేవలో, ఉపాధ్యాయ వత్తిలో రాధాకష్ణన్ సేవలను కొని యాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని అమరావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం జరిగాయి.ముందుగా పాఠశాల కరెస్పాండంట్ కె సురేష్ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. ఉపాధ్యాయులందరిని శాలువాలతో సన్మానించి, స్వీట్స్ పంచారు.కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్లూరు అర్బన్

నెల్లూరు డికెడబ్ల్యు కాలేజీలో

నెల్లూరు ప్రియదర్శిని లయన్స్ క్లబ్ వారు స్థానిక స్టోన్ హౌస్ పేట లోని ఆర్ ఎస్ ఆర్ నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలలలో ఉత్తమ ఉపాధ్యా యులైన ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ బాబును,సతీష్ కుమార్ ను శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో క్లబ్ అధ్యక్షురాలు సుధారాణి, ట్రెజరర్ స్వర్ణలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షు రాలు సుధారాణి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: గురుపూజోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులైన హెడ్మాస్టర్ ఎం నరసింహమూర్తి, సోషల్ ఉపాధ్యాయుడు దామల లక్ష్మీనారాయణ, ఇంగ్లీషు ఉపాధ్యాయుడు మాధవరెడ్డి, బయాలజీ మేడం కొండమ్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి–కందుకూరు

సర్వేపల్లి రాధాకష్ణ జయంతి సందర్భంగా మంగళవారం గురుపూజోత్సవ కార్యక్రమం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వత్తిలో ఉన్న ఔన్నత్యాన్ని కొనియాడారు. కార్యక్రమంలో చైర్మన్ ఉన్నం భాస్కర్, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బాల భాస్కర్, బెజవాడ నరేంద్ర అధ్యాపక అధ్యాపకేతర బందం పాల్గొని విజయవంతం చేశారు.

కందుకూరు పామూరు రోడ్ లో ఉన్న బి ఆర్ ఆక్సఫర్డ్ పాఠశాలలో. పాఠశాల డైరెక్టర్ బాల భాస్కర్ మాట్లాడారు.ఉపాధ్యాయులను సన్మానిం చారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ బి నరేంద్రబాబు ,డీన్ రామారావు ,ప్రిన్సిపల్స్ మల్లికార్జున, నజీర్, సునీత పాల్గొన్నారు. టిఆర్‌ఆర్ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ ఎం రవి కుమార్ అధ్యక్షత వహించారు.

పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల వత్తి ఎంతో పవిత్రమైనదని, వారికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా, ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను కందుకూరులోని తిరుమల కళ్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

- ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారుల స్పందన కరువు

- పలువురు సర్పంచ్‌ల గైర్హాజరు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపిపి గంగవరపు లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన సాధారణ మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలం ఎస్‌సి కాలనీలకు, మసీదులలో పనులు జరిగాయన్నారు. మండలంలో కోటీ 85లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. కొన్ని గ్రామాల్లో కరెంటు స్థంభాలు, ట్రాన్స్‌ఫారంలు కావాలని గడప గడప కార్యక్రమంలో ప్రజలు అడిగారన్నారు. గ్రామ పంచాయతీల్లో ఆన్ ఆఫ్ స్విచ్‌ల కోసం 20 పంచాయతీల్లో ఎస్టిమేషన్ వేయాలని ఎస్ఇ చెప్పారన్నారు. ఈ సందర్భంగా ఏపిలిగుంట ఎంపిటిసి హజరత్ రెడ్డి మాట్లాడుతూ ఏపిలిగుంట పరిధిలో లైన్మెన్ లేక విద్యుత్ సమస్యతో పంచాయతీ ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమావేశానికి మూడు శాఖల అధికారులు, పలువురు సర్పంచులు గైర్హాజరు కాగా వారికి మెమోలు జారీ చేస్తామని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంజన సిన్హా, ఎంపిడిఒ మస్తాన్ ఖాన్, తహశీల్దారు ఆనందరావు, వైస్ ఎంపిపి రమణమ్మ, మండల సచివాలయాల కన్వీనర్ మోహన్ రెడ్డి, పలు శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-వెంకటాచలం : మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా సమాన పనికి సమాన వేతనం రూ.20వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామాలలో రాజకీయ వేధింపులు ఆపాలని, సమస్యలపై మండల కమిటీలు తీర్మానం చేశారు. 11వ తేదీ సోమవారం గ్రీవెన్స్‌డే రోజు ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలపై ఎంపిడిఒకు అర్జీ ఇవ్వాలన్నారు. జిల్లా అధ్యక్షులు జి.ఇరగలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె ఖాదర్ బాషా, సభ్యులు గిరిబాబు, కిషోర్, రమేష్, వెంకటరామయ్య, శివ పాల్గొన్నారు.

పలుచోట్ల పౌష్టికాహార వారోత్సవాలు

ప్రజాశక్తి-విడవలూరు : అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టిక వారోత్సవాలు కార్యక్రమం మంగళవారం ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో ఊటుకూరు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణి ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపాలెం గ్రామ సర్పంచ్ ప్రసన్న, ఎంపిటిసి బుజ్జమ్మ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీ కుమారి, కామాక్షమ్మ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తిమ్మారెడ్డిపల్లి మెయిన్ అంగన్‌వాడీ సెంటర్లో మంగళవారం పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయులు పి.లాజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం ఎంతో ముఖ్యమన్నారు. తల్లి ముర్రిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎం రేష్మ మహిళా పోలీస్ ఎస్.కె.ఆఫ్రిన్, ఎస్.కె.రజియా, తిరుపతమ్మ, శైలజ, సత్యవతి, సుబ్బమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : గ్రామంలోని తూర్పువీధి అంగన్‌వాడీ పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి పౌష్టికాహార మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలం డిసిపల్లి సెక్టార్ పొంగూరు కండ్రిక అంగన్వాడీ కేంద్రంలో అనంతసాగరం ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.పద్మావతి ఆధ్వర్యంలో పౌష్టిక వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎఇఆర్‌ఒలు, బిఎల్‌ఒలు, ఎన్నికల ఆపరేటర్లు ఎన్నికల కమిషన్‌కు లోబడి పనిచేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి జి.సువర్ణమ్మ పేర్కొన్నారు. ఆమె మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఎనిమిది మండలాల తహశీల్దారులు, బిఎల్‌ఒలు, ఆపరేటర్లు, అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సమావేశంలో ఎఇఆర్ఒ జగదీష్ బాబు పాల్గొన్నారు.

సిబ్బందికి మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : గ్రామాల్లో ఆశా, ఆరోగ్య కార్యకర్తలు గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని మండల వైద్యాధికారిణి ఎం.శివకల్పన పేర్కొన్నారు. ఆమె మంగళవారం ఆశ కార్యకర్తల దినోత్సవం సందర్భంగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆరోగ్య బోధకులు కె.వెంకట సుబ్బయ్య, సుపర్‌వైజర్లు చెన్నయ్య, రజనమ్మ పాల్గొన్నారు.

అధిక ధరలు తగ్గించాలని వినతి

ప్రజాశక్తి కావలి రూరల్ : భారతదేశ వ్యాప్తంగా అధిక ధరలు, నిరుద్యోగం, కరెంటు ఛార్జీలు ఉపాధి హామీ, వ్యవసాయ రంగ సమస్యలు గ్రామంలో పారిశుధ్యం సమస్యలను పరిష్కరించాలని మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.మాల్యాద్రి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి.సీతారామయ్య, ఎస్.మద, రాధాకృష్ణయ్య పాల్గొన్నారు.

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-కావలి : మహా మహోపాధ్యాయ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం సదరన్ ఇండిపెండెంట్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎస్ఐఎస్ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ షాహెజ్ రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐఎస్ఎఫ్ నాయకులు వికాస్ రెడ్డి, సిద్దార్థ, మానుష్ కుమార్, ఆలీ, వాజీద్ షాజీ, రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలోని చెర్లోసంఘం గ్రామానికి చెందిన జిలుముడి కామాక్షమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆమె కుటుంబానికి మంగళవారం ఐటిడిఎ పిఒ డాక్టర్ మందా రాణి ఆదేశాల మేరకు మంగళవారం ఆ శాఖ అధికారులు బియ్యం నిత్యావసర సరుకులను అందజేశారు. కుటుంబానికి రూ.5వేలు విలువ చేసే సరుకులను కుటుంబ సభ్యులకు అందించామని ఫీల్డ్ ఆఫీసర్ ఆర్.శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబం స్థితిగతులను స్థానిక వైసిపి నాయకులు దాసరపాలయ్య సంస్థ అధికారులకు వివరించారు. మరింత సాయాన్ని ఐటిడిఎ సంస్థ వారు బాధ్యత కుటుంబానికి అందించి ఆదుకోవాలని కోరారు. ఐటిడిఎ సిబ్బందితో పాటు స్థానికులు పాల్గొన్నారు.

పిల్లలకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు పట్టణం నివాసులు, సంయుక్త సేవాసంస్థ సభ్యులైన స్టెల్లా సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు మంగళవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎమ్.అజిత్ బాబు, ఎమ్‌విఎన్ ప్రసాద్, వివిధ స్వచ్చంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్ భాషా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని పిల్లలకు భోజనం వడ్డించారు. సంయుక్త ద్వారా పేదలకు సేవలందించేందుకు స్టెల్లా ముందుకు రావడం గొప్ప విషయమన్నారు.

బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : బుడంగుంట గిరిజన కాలనీలో నివసిస్తున్న కుటుంబాలకు మీకోసం స్వచ్చంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో అమెరికాలోని అకర్మన్ టెక్నాలజీ అధినేత కట్టా నోయల్ రాజ్ తల్లి కట్టా జమీల బాలరాజ్ జయంతి సందర్భంగా మంగళవారం చికెన్ బిర్యాని పంపిణీ చేశారు. కార్యక్రమంలో దిలీప్‌కుమార్ రాయపాటి మాట్లాడారు. కార్యక్రమంలో జర్నలిస్ట్, అలీంభాయ్, రాజేష్, నోయల్ కుమారుడు అలెన్ రాజ్, మీకోసం సంస్థ అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు ఆవులమంద, కోట రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కావలి ఆనంద్ హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కావలి ఆనంద్ హాస్పిటల్ ఎముకల కీళ్ల వైద్య నిపుణులు ప్రముఖ డాక్టర్ ఎం.శశిధర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి సుమారు 100మందికి ఎముకలు కీళ్లు నరాలు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి ఆనంద్ హాస్పిటల్ వైద్య సిబ్బంది బెనర్జీ పాల్గొన్నారు.

నార్త్ రైల్వే స్టేషన్‌లో బాంబు కలకలం

ప్రజాశక్తి నెల్లూరు : నెల్లూరు రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫారంపై బాంబు ఉన్నట్లు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేయడంతో పోలీసులు, రైల్వే పోలీసులు, బాంబు స్క్వాడ్ పరుగులు తీశారు. ఓ అగంతకుడు 112 ఫోన్ చేసి కొద్ది సమయంలో నెల్లూరు రైల్వే స్టేషన్‌లో బాంబు పేలుతుందని, తక్షణమే అప్రమత్తం కావాలని పేర్కొన్నాడు. రైల్వే స్టేషన్‌లో అణువణువు శోధించి ఫోన్ బెదిరింపు ఆకతాయిల పనిని నిర్ధారించుకుని పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

పలుచోట్ల ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచానికి సూర్యుడు వెలుగునిస్తే, సమాజానికి వెలుగునిచ్చేది ఉపాధ్యాయుడనీ, సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులందరూ నాణ్యమైన విద్యనందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డుకు ఎంపికైన రామసుబ్బయ్యను, మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మస్తానయ్య, సుబ్బారావు, సుబ్బయ్య, సుధాకర్, రఫీ, సరస్వతి, చాంద్ బేగం, సురేష్, తిరుపతమ్మ, మహబూబ్ బాషా, కస్తూరయ్య, హనుమంత రాజు, శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణయ్య, విజయా రెడ్డి, చిన్నపరెడ్డి, జీ.శ్రీనివాసులు, కళ్యాణి, పీ.శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఎంఆర్జీ రాజేంద్రకుమార్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఎంఆర్‌టిలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : పాఠశాలలోని ప్రతి విద్యార్థి రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని ఈ వృత్తిలో రాణించడం అంత తేలికైన విషయం కాదని విద్యార్థులలో భయం పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని విశ్వాసాన్ని నింపి సమాజంలో నిలబెట్టాలని బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలల్లోని తెలుగు ఉపాధ్యాయులు కాటంరెడ్డి జనార్ధన్ రెడ్డి, సోషల్ ఉపాధ్యాయులు బడుగు శ్రీనివాసులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయినులు శాలువాలతో పూలమాలతో సన్మానించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉపాధ్యాయ వృత్తికి అపారమైన గౌరవాన్ని తీసుకొచ్చిన వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ఉత్తమ సేవలతోనే విద్యార్థులకు భవిష్యత్ ఉంటుందని ఆర్‌డిఒ కరుణకుమారి అన్నారు. మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు షేక్ నజీర్ భాషా, చలపతి రావుల ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో భావిభారత పౌరులను తీర్చిదిద్దే వ్యవస్థ విద్యావ్యవస్థ అని అన్నారు. ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ భారత రెండో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 5న టీచర్స్ డేగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్, చంద్రమౌళిరెడ్డి, శివకుమార్, నజీర్, ఎస్.లక్ష్మీ కుమారి, రవీంద్ర, నలిశెట్టి శ్రీనివాసులు ఉన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : విద్యతో పట్ల అనేక సేవా కార్యక్రమాలతో విద్యను అందించిన పలువురు ఉపాధ్యాయులకు జిల్లా ఉన్నత అధికారులు అవార్డులను అందజేశారు. మంగళవారం గురు పూజోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా మండ్ల నాగేశ్వరరావు అప్పసముద్రం జిల్లా ఉన్నత పాఠశాల కుల్లాయిపల్లి ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డికి పలువురుకు ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నగర మేయర్, డిప్యూటీ కలెక్టరు చేతుల మీదుగా అవార్డులను అందజేశారు.

ప్రజాశక్తి-కావలి : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన భవన్‌లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్ ను బహూకరించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా స్థానిక వెంగల్‌రావు నగర్ పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు తిప్పిరెడ్డి కొండారెడ్డినీ సత్కరించారు.

ప్రజాశక్తి-కావలి : జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని స్థానిక తుమ్మలపెంట రోడ్డులోని "భవిత" పాఠశాల ఉపాధ్యాయినులు కె మమత, ఎం లక్ష్మీలను మంగళవారం ఘనంగా సత్కరించారు. 'సక్షం' సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎపియస్ ఆర్‌టిసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంతో అంకిత భావంతో మానసిక దివ్యాంగులైన చిన్నారులను తీర్చిదిద్దు తున్న టీచర్ల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సక్షం సంస్థ నిర్వాహకులు మంగళగిరి వేణుగోపాలరావు, నాగమణి, రెడ్‌క్రాస్ కావలి శాఖ చైర్మన్ డి.రవిప్రకాష్, జలదంకి మండల శాఖ చైర్మన్ వి.శ్రీనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : గురుపూజోత్సవ కార్యక్రమం మంగళవారం మిడవలూరు ఎంఇఒ కార్యాలయంలోని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంఇఒలు నాగపద్మ, వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాజరై ఘనంగా నిర్వహించారు. మొదట డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగపద్మ, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు తురక విశ్వనాథ్, సీనయ్య, కృష్ణ కిషోర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కప్పరాల తిప్ప గ్రామంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఎంఇఒలు నరసింహారావు, జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో పనిచేస్తున్న బోగోలు ఎంపిపి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రాధయ్య, కడనూతల ఎస్‌సి కాలనీలో ఎంపిపి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సత్యనారాయణ, తిప్ప ఎంపిపి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఆంజనేయులు, కొత్తూరు ఎంపిపి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శారద, నాగులవరం జెడ్‌పిపిహెచ్‌ఎస్ స్కూల్ ఉపాధ్యాయురాలు విజయమ్మలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సుబ్బారావు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ గోవిందరాజులు, ఉపాధ్యాయులు ఆవుల కిషోర్, కృష్ణ, ప్రసాదు, రవి నాగరాజు, రాజు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్తుమోపూరులోని శ్రీచైతన్య విద్యాసంస్థల్లో మంగళవారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరు ఆర్.కె.జె.సి.లో విద్యాబోధన చేసి రిటైర్డ్ అయిన జీవశాస్త్ర అధ్యాపకులు కె.శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువును సన్మానించుకోవడం తమ అదృష్టమని విద్యాసంస్థల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ కే.శివకుమార్ అన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ ఖాజారహంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు సిరస్మరణీయమని జలదంకి జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వై.కొండారెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులతో పాటు పలువురు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పూలమాలలేసి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి, ఉపాధ్యాయులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ అందరికీ స్వీట్లు పంచి పెట్టారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంఇఒ కార్యాలయంతో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 5వ తేదీలోగా పదవి విరమణ చేసే ఉపాధ్యాయు లను ఎంఇఒలు శ్రీధర్, నాగేశ్వరరావులు సన్మానించారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం అత్యంత వేడుక నిర్వహించారు. ఎంఇఒ షేక్ రహీం, చెంచులక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండలంలో ఉన్నతంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, సిఆర్‌ఎంటిలకు, ఎంఆర్‌సి సిబ్బందులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎఎబి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్‌బాబు రెడ్డి, ఉప ఎంపిపి శివుని నరసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి పార్వతి, జెడ్‌పిటిసి శ్రీలత, ఎంపిడిఒ శ్రీహరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని టీచర్స్ డేను ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కావలి మండలంలోని సర్వాయపాలెం హైస్కూల్‌లో పనిచేస్తున్న ఉత్తమ అధ్యాపకులు, హెడ్మాస్టర్‌గా పని చేస్తున్న పి.వెంకటరమణను కళాశాల సీనియర్ అధ్యాపకురాలు కె.శ్రీలక్ష్మిని ఘనంగా సన్మానించారని తెలిపారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి ఆర్ వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఎ.కిరణ్ కుమార్, వై కిరణ్ కుమార్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లా ఉన్నత పాఠశాల బిజ్జంపల్లిలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన గొప్పతనాన్ని చేసిన సేవలు సమానత్వం, క్రమశిక్షణ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వెంకటేశ్వర్లును స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు పొందిన ఎల్.బాబును సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి వెంకటేశ్వర్లు, బండగానిపల్లి సర్పంచ్ లక్కు రవణమ్మ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుందరరామిరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు షేక్ నాయబ్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : స్థానిక ఎంఇఒ కార్యాలయంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే అపూర్వమైన అవకాశం ఒక్క గురువుకే దక్కుతుందన్నారు. మండల పరిధిలోని 15 మంది ఉపాధ్యాయులను గురుపూజోత్సవం సందర్భంగా శాలువాలు కప్పి, మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి ఆలూరి కొండమ్మ, ఎంపిడిఒ కృష్ణమోహన్, మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లా ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానాలు స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఒక పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక మహనీయులు సర్వేపల్లి రాధాకష్ణ జయంతిని ఉపాధ్యాయుల దినోత్సవానికి ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు అధ్యక్షతన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తులు మాట్లాడుతూ విద్య అనేది చాలా ప్రాముఖ్యత ప్రాధాన్యత గలదని విద్యాబుద్ధులు నేర్పించే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విద్యార్థులకు సరైన పద్ధతిలో మీరై విద్యార్థులకు మంచి బోధన అందించి ఉన్నత స్థాయికి ఎదిగించాలని ఆ భారం ఒక్క ఉపాధ్యాయులపైనే ఉందని అభిప్రాయ పడ్డారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ 15 మంది అవార్డు గ్రహీతలకు సన్మానాలు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ జగదీష్ బాబు, ఎంపిడిఒ మల్లికార్జున, జిల్లా కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, సర్పంచ్ సామ్రాజ్యం, వైసిపి జిల్లా నాయకులు దస్తగిరి అహ్మద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యుటిఎఫ్ ఉదయ్, రామకృష్ణ, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేటలోని ఎంఇఒ కార్యాలయంలో మంగళవారం గురు పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏం జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి బోయిళ్ల పద్మజా రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 సాయి ప్రసాద్, ఒ.వెంకటేశ్వరరావు, ఎఎస్‌పేట హెచ్‌ఎం శ్రీధర్, మండలంలోని అన్ని గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రమైన ఎఎస్‌పేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సీనియర్ ఉపాధ్యాయులు బి.లక్ష్మమ్మ, ఎస్.సరోజ, డి.లావణ్యచ ప్రభావతిలను శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మండలంలోని విద్యా వనరుల కేంద్రం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా ఎంఇఒ ఎం.భాస్కర్, జి.విజయ రత్నం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలలో సంబంధించి విద్యార్థులకు మంచి విద్యా బోధన అందించిన ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించినట్లు తెలిపారు.

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక పొదలకూరు రోడ్డులో గల సూర్య స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ నందు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ధనలక్ష్మి, షేక్ జవీద్, మనోరమలను సన్మానించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ షేక్ వహిదా, ఇన్‌ఛార్జి ఆయూబ్, కరెస్పాండెంట్ షంషుద్దీన్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డికెడబ్ల్యు కళాశాలలో .. నగరంలోని డికె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఎ.శ్రీనివాసులు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాశాలలో ఉత్తమ సేవలందిస్తున్న సీనియర్ అధ్యాపకులు ఎ.వెంకటేశ్వర్లు (గణితం), సిహెచ్ .రవీంద్రనాథ్ (జువాలజీ), ఇటీవల వెంకటేశ్వర విశ్వ విద్యాలయం నుంచి పిహెచ్‌డి పట్ట పొందిన బి.ప్రసన్నలను సన్మానించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కరుణకుమారి, ప్రసన్న, భారతి,చంద్రకళ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెన్నసర్ల భవన్‌లో.. స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్నసర్ల భవన్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్ పెంచలరెడ్డి, మోడరన్ స్కూల్ అధినేత విజయకుమార్‌రెడ్డిలు విచ్చేశారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఉపాధ్యాయ వత్తి ఎంతో గౌరవమైనదని ఆంధ్రప్రదేశ్ పశు గణాభివద్ధి చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళ వారం మండలంలోని సౌత్ ఆ ములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపా ధ్యాయ వత్తి దినోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు విజయ్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసనాయుడు, సర్పంచ్ సరళ కుమారి, ఉపాధ్యాయులు కె. వసంతలక్ష్మి, కె. విద్యుల్లత, బి.కష్ణవేణి, వైస్ చైర్మన్ గిరిజ కుమారి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-సంగం : దువ్వూరు హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు తాటికొండ మోహన్‌కు మంగళవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మానాథ్ అందజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ 136వ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం తిక్కన ప్రాంగణంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు తాటికొండ మోహన్ అవార్డును అందుకున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, మేయర్ పొట్లూరి స్రవంతి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఉషారాణి, డిఇఒ నారాయణరావు తదితరులకు అవార్డులు అందజేశారు.

ప్రజాశక్తి-సంగం : స్థానిక జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య మంగళవారం టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను ఉపాధ్యాయేతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఎంఇఒ కార్యాలయంలో మంగళవారం ఎంఇఒలు బండి గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్య, ఎంపిడిఒ ఎ వి మోహన్, ప్రజా పరిషత్ మండలి అధ్యక్షురాలు సిరిపురం కొండమ్మ చేతుల మీదుగా నందనవనం మధుసూదన్ రావు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.

'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 17వ విడత సామాజిక తనిఖీ ఉపాధి హామీ పనులపై, ఇతర శాఖల అనుసంధానం ద్వారా పనులు తనిఖీలను సోషల్ ఆడిట్ బృందం 15 రోజుల నుండి పరిశీలన చేసి గ్రామపంచాయతీ స్థాయిలో గ్రామసభలు అనంతరం మండల స్థాయిలో సామాజిక తనిఖీ కార్యక్రమం చేపట్టామని ఎపిడి తెలియజేశారు. ఉపాధి హామీ పనుల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు పనులు, జాబ్ కార్డులు, వేతనం అందిస్తున్నారా లేదా దీని ప్రధాన ఉద్దేశమన్నారు. మండలంలో 365 పనులు జరగగా రూ.8కోట్ల 14లక్షల 93వేలు జరిగాయని తెలిపారు. మెటీరియల్ కింద రూ.2కోట్ల 14లక్షల 37వేలు ఖర్చు కాగా మిగతా పనులు చేపట్టామన్నారు. పూర్తిగా ఉపాధి హామీ పనులకురూ రూ.6 కోట్ల 10 లక్షలు ఖర్చు పెట్టామని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు సురేష్ వెంకటరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ అధికారి వేణుగోపాల్, ఎపిడి శంకరనారాయణ, ఎంపిడిఒ మస్తాన్ ఖాన్, ఎపిఒ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు నిర్వహించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తోటల చెరువుపల్లి పంచాయతీ పరిధిలోని సాతువారిపల్లి గ్రామంలో జరిగే తిరునాళ్ల వేడుకలను ఉద్దేశపూర్వకంగా కోటాయిపల్లి గ్రామస్తులు అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారి చర్యలను ఖండించి వేడుకలను సజావుగా జరిగేలా చూడాలని సాతువారిపల్లి గ్రామస్తులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత ఎంపిడిఒ, తహశీల్దార్‌లు ఆ గ్రామానికి వెళ్లి ఇరు వర్గాలతో చర్చలు జరిపారు. కానీ ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి రానందున తిరిగి బుధవారం సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని అధికారులు తెలిపారు. గ్రామస్తులు మాత్రం కొందరు రాజకీయమైన రాజకీయ కక్షలతో తిరునాళ్ల వేడుకలు జరగకుండా అడగిస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వేడుకలు జరిగేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జీపుజాతా

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు గ్రామంలో అంబేద్కర్ బొమ్మ సెంటర్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మంగళవారం జీపుజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పాఠ్య పుస్తకాలు అందరికి పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, హర్ష, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణ, నరసింహ తదిరులు పాల్గొన్నారు.

తొలగింపు ఓట్లపై కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-కావలి

బాక్సులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం కలెక్టర్‌తో పాటు, ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు కూడా ప్రతి నియోజక వర్గంలో తొలగించిన ఓట్లను రాండంగా తనిఖీ చేస్తున్నట్లు కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తలిపారు. జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లాలోని 8 నియోజకవర్గాలలో రాండంగా తనిఖీ పూర్తి చేసినట్లు తెలిపారు. వాస్తవమైన, ఓటర్ల జాబితా తయారీకి, కేంద్ర ఎన్నికల సంఘం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఓటర్ల జాబితా నుండి ఓటు తొలగించిన విషయమై క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసు కునేందుకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ మంగళవారం ముసునూరు హరిజనపేట, అరుంధతీయపేట, కావలి మెయిన్ రోడ్డు టీచర్స్ కాలనీలో తనిఖీ చేశారు. ఓటర్ల కుటుంబ సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు. చనిపోయిన, రెండు ఓట్లు నమోదైన వారి ఓటు తొలగింపు, వేరే ప్రాంతాలకు నివాసం మార్చు కున్నవారి ఓటు తొలగించడంపై వాస్తవ పరిస్థితిని కలెక్టర్ వారి ఇంటికి వెళ్లి పరిశీలించారు. చనిపోయారా.. ఇక్కడ లేకుండా వేరే ప్రాంతాలకు నివాసం మార్చుకున్నారా.. అని కుటుంబ సభ్యులను, పరిసర ప్రాంతాల వారిని ఆరాదీశారు. ఓటు తొలగించే ముందు వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారా.. లేదా.. అని విచారించారు. జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో ఓట్లు తొలగించబడిన 10మంది ఇళ్లకు వెళ్లి తనిఖీ చేస్తున్నామన్నారు. ఓటరు వివరాలు రికార్డులు భద్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ ఆర్.డి.ఒ. కార్యాలయ మీటింగ్ హాల్లో ఓటర్ల చేర్పులు, మార్పులు, సంబంధించి ట్రంక్ బాక్స్‌లలో భద్రపరిచిన రికార్డులను పరిశీలించారు. కలెక్టర్‌వెంట తహశీల్దారులు మాధవరెడ్డి, సి.హెచ్. పద్మావతి, డిప్యూటీ తహశీల్దార్‌లు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి : ఎన్నికలలో అధికారులు, ఎ.ఇఆర్.ఒ.లు భాగస్వాములై బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో మంగళవారం కావలి నియోజకవర్గంలోని ఎఇఆర్‌ఒలు, సూపర్‌వైజర్ అధికారులతో ఓటర్ల జాబితాకు సంబంధించి ఫార్మ్ సక్రమంగా డిస్పోస్ చేయటం, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, అంశాలపై కలెక్టర్ హరినారాయణన్, ఆర్‌డిఒ శీనానాయక్‌తో కలసి సమీక్ష చేశారు. సమావేశంలో నియోజకవర్గంలోని తహశీల్దార్లు, సూపర్వైజరీ అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. అనంతరం కావలి ఏరియా ప్రభుత్వ వైద్యశాల ఏర్పాటు కోసం అనువైన స్థలాలను పాలిటెక్నిక్ కళాశాల వద్ద, హాయర్ సెకండరీ స్కూల్ వద్ద స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. ఆర్‌డిఒ శీనా నాయక్, తహశీల్దార్ మాధవరెడ్డి స్థలాల వివరాలను వివరించారు.

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి మండలంలోని జమ్మలపాలెంలో తొలగించిన ఓటర్ లిస్టులను జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ మంగళవారం పరిశీలించారు. మరణించిన, ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న వారిని బిఎల్‌ఒలు ఓటర్ లిస్టుల వెరిఫికేషన్‌లో తొలగించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టరే స్వయంగా జమ్మలపాలెం గ్రామానికి వచ్చి తొలగించిన ఓటర్ ఇళ్ల వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి సముచిత స్పందన రావడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, జమ్మలపాలెం సర్పంచ్ బుర్రి శ్రీ వేణి, ఇరిగేషన్ ఎఇ రోజ్‌మేరీ, ఇఓపిఆర్‌డి కె.రామకృష్ణారెడ్డి, విఆర్ఒ రమణయ్య, జూనియర్ అసిస్టెంట్ అనుదీప్, బిఎల్‌ఒలు నవీన్, నీలిమ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

యానాదులను ఆదుకుంటాం.. : కలెక్టర్

ప్రజాశక్తి-కావలి : అల్లూరు మండలం సింగపేట చల్లా యానాదుల పరిస్థితుల గురించి దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి మంగళవారం కావలి ఆర్‌డిఒ కార్యాలయానికి వచ్చిన కలెక్టర్ హరి నారాయణన్‌ను కలిసి సమస్యను వివరించారు. అల్లూరు మండలం సింగపేటలో చల్లా యానాదులకు జగనన్న ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ స్థలాలు చూపించలేదని, దాని మూలంగా దారుణమైన పరిస్థితులలో నివసిస్తున్నారని వారికి తక్షణమే ఇళ్ల స్థలాలు చదును చేసి ఇస్తే ఇల్లు కట్టుకుంటారని మల్లి కలెక్టర్‌కు తెలియజేశారు. జువ్వాగు యానాది కాలనీకి కూడా పట్టాలు ఇచ్చినప్పటికీ స్థలాలు చూపించలేదని కాబట్టి వాటిపై కూడా తక్షణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గోగుల పల్లిలో ఇటీవల అత్యాచార యత్నానికి ప్రయత్నించిన వారిని కూడా అరెస్టు చేయిస్తానని తెలిపారు. ఎంతమంది వారి ఊరు నుంచి వచ్చారని అడిగి, వారికి భోజనాలు ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్ మాధవరెడ్డికి తెలియజేయడంతో అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. తక్షణమే భూమి సమస్యలు కూడా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో బాపట్ల సత్యవతి, చౌటూరు కుమార్, బాపట్ల కీర్తన తదితరులున్నారు.

CHANGE OF NAME

I, MOHAMMAD SHARIF son of MOHAMMAD AMEER HUNZ (Old Name) resident of D No:2-11-9, Vivekananda Park Street, KAVALI Town, SPSR Nellore Dist. A.P. hereby declare that in my Passport No. **L 4717298,** by mistake my father name has been wrongly written as Ameer Hunz Mohammad. The actual name of my father is

MOHAMMAD ABDULLA

(New Name) belongs to his Death & My Family Members Certificates